# మంత్రిగా నేను ఫోన్ చేసినా ఆ పని చేయొద్దు

- నిరుపేదలకు ఇల్లు కేటాయించడంలో మొహమాటం వద్దు..
- అవినీతికి ఆస్కారం లేకుండా చేయండి
- అధికారులకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరిక



**కొత్తగూడెం మే 3, ప్రజాజ్యోతి :** నిజమైన పేదలకే ఇళ్లు కేటాయించాలని దీనిలో మరో మాట లేదని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. అవినీతికి ఆస్కారం లేకుండా ప్రతి ఇంటిని ట్రాక్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ను పూర్తి స్థాయిలో వాడుతున్నామని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి నాలుగు దశల్లో

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 4 | మే | 2025 ◆ పేజీలు : 4



# కలెక్టర్ విస్తృత పర్యటన

- పలుగు,పారా పట్టి ఇంకుడుగుంత తవ్విన కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- ప్రతి వర్షపు నీటి చుక్కను ఒడిసి పట్టేందుకే ఇంకుడు గుంతలు

**బూర్గంపహాడ్,మే3, ప్రజాజ్యోతి :** బూర్గంపహాడ్ మండలంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శనివారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. అనంతరం పాఠశాల ఆవరణలో కలెక్టర్ పలుగు పారా పట్టి ఇంకుడు గుంత తవ్వారు. జల్ సంచెయ్ జెన్ భాగీ దారి లో ప్రతి ప్రభుత్వ కార్యాలయం,వసతి గృహాలు,ఆసుపత్రులు మరియు పాఠశాలల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని చెప్పడమే కాకుండా వెంటనే పాఠశాల ఆవరణలో ఇంకుడు గుంతల నిర్మాణానికి పలుగు పారా పట్టి స్వయంగా కలెక్టర్ ఇంకుడు గుంతని తవ్వడం ప్రారంభించారు.కలెక్టర్ వెంట ఉన్న స్థానిక సంస్థలు కలెక్టర్ విద్యా చందన,స్థానిక తహశీల్దార్ ముజాహిద్ తట్టలతో మట్టి ఎత్తిపోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ఇంకుడు గుంతల నిర్మాణానికి వేసవినే మంచి తరుణం అని, ఈ కాలంలో తవ్వకుంటే.. వర్షాకాలం నాటికి నీటిని భూమిలోకి ఇంకుతాయని భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పట్టణాలు, గ్రామాల్లో ఇంట్లో ఇంకుడుగుంత తవ్వుకుంటే మంచిది అని అన్నారు.ప్రతి వర్షపు నీటి చుక్కను

మిగతా 2 లో...

## పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ వరం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపహాడ్, మే 3, ప్రజాజ్యోతి :** పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ పథకం వరమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మొత్తం 105 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ సబ్బండ వర్గాల ప్రజలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదింటి ఆడ పడుచులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు.

#### అర్హు‌లందరికీ ఇందిరమ్మ ఇండ్లు

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామంటూ

మిగతా 2 లో...




## నామకు ఘన స్వాగతం పలికిన వనమా



**పాల్వంచ(రూరల్ ), మే 03, ప్రజాజ్యోతి :** బి ఆర్ ఎస్ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా మాజీ మంత్రివర్యులు వనమా స్వగృహానికి చేరుకొని వారిని కలవడం జరిగింది.ఈ సందర్భంగా వనమా వారిని శాలువా బొకేతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, పాల్వంచ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్, మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్మూర్తి, సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్, చందు నాయక్, నవభారత్ వీరన్న, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, ముత్యాల ప్రవీణ్, ఏనుగుల శ్రీను, తెలంగాణ సురేష్, నారకట్ల రాజశేఖర్, రమణ, అఖిల్, బి ఆర్ ఎస్ వీ దుర్గాప్రసాద్, మహిళా అధ్యక్షురాలు మంజుల, సింధు, తపస్వి, నవభారత్ ఆనంద్ పాల్గొన్నారు.

## జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య

- రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రతినిధులు _జిల్లా కలెక్టర్ స్పెషల్ ఫోకస్
- డిసిహెచ్ఎస్, సూపరిండెంట్లు_ వైద్య సిబ్బంది సమన్వయంతో మంచి ఫలితాలు
- పెరిగిన నార్మల్ డెలివరీలు, తగ్గిన సిజేరియన్ సెక్షన్లు

**కొత్తగూడెం కలెక్టరేట్, మే 3, ప్రజా జ్యోతి :** జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న వివిధ



వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులైన భద్రాచలం, చర్ల, అశ్వరావుపేట, మణుగూరు, బూర్గంపాడు, పాల్వంచ , ఇల్లందులలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరిగింది. గతంలో స్పెషలిస్ట్ వైద్యుల కొరత తీవ్రంగా ఉండేది. రాష్ట్ర ముఖ్యమంత్రి, జిల్లా మంత్రులు , ప్రజాప్రతినిధులు వివిధ సందర్భాలలో వైద్యుల కొరత పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సూచించగా, జిల్లా కలెక్టర్ అదనపు ప్రోత్సాహకాలు ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వవలసిందిగా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబుని ఆదేశించారు. దీంతో ప్రోత్సాహకాలతో కూడిన వేతనాలపై ఆకర్షితులైన వివిధ స్పెషలిస్ట్ డాక్టర్లను మారుమూల

మిగతా 2 లో...

## మంత్రిగా నేను ఫోన్ చేసినా ఆ పని చేయొద్దు

(మొదటి పేజీ తరువాయి...)

బిల్లులు చెల్లిస్తామన్నారు. ప్రతి సోమవారం అర్హులైన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించబోతున్నామని చెప్పారు. ఎవరు ఎంత ఒత్తిడి తెచ్చినా చివరకు మంత్రిగా నేను ఫోన్ చేసినా దశలవారీగా పనులు పూర్తి కాకుండా బిల్లుల కోసం సిఫార్సు చేయవద్దని.. ఇంజినీర్లు ఫేజ్-1 నుంచి ఫేజ్ -4 వరకు జాగ్రత్తగా సిఫారసు చేయాలన్నారు. పేదల కు ఇల్లు కేటాయించడంలో అధికారులు ఎవరైనా మొహమాటం వదలాలని నిష్పక్షపాతంగా వ్యవహరించి అసలైన లబ్ధిదారులకు ఇల్లు సమకూరేల కృషి చేయాలని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

## పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ వరం



(మొదటి పేజీ తరువాయి...)

ఎవరైనా ప్రజలను మోసం చేస్తే ఊరుకునేది లేదన్నారు. దళారులను నమ్మి మోసపోవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు. గత ప్రభుత్వాలలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ హయాంలో అవకతవకలకు తావు లేదన్నారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. పేదలను మోసం చేసేందుకు ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజాప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం జరగనివ్వబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏడిఎ తాతారావు, తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీఓ జమలారెడ్డి, ఆర్ఐ నరసింహారావు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్లు పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, కైపు లక్ష్మీనారాయణ రెడ్డి,భజన ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళ నాయకులు, యువజన తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో పెరిగిన ప్రసవాల సంఖ్య

(మొదటి పేజీ తరువాయి...)

ప్రాంతాలైన వివిధ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో నియమించడం జరిగింది. స్థానికంగానే ప్రసూతి వైద్యులు, పిల్లల వైద్యులు, మత్తు , రేడియాలజీ డాక్టర్లు అందుబాటులో ఉండటం, రోగులకు మంచి చికిత్స అందుతుండటంతో ప్రజలు సర్కారు ఆసుపత్రులకు పరుగులు తీస్తున్నారని చెప్పవచ్చు, ఎప్పటికప్పుడు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, అధికారుల సమన్వయం, జిల్లా కలెక్టర్ సహకారంతో మౌలిక సదుపాయాల ఏర్పాటు , 24 గంటలు అందుబాటులో డాక్టర్లు , వైద్య సిబ్బంది, అందుబాటులో ల్యాబ్ టెస్టులు, గర్భిణీ స్త్రీలకు చేసే ఎఎన్సి , టిఫ్ఫా స్కాన్లు, అందుబాటులో ప్రసవానికి సంబంధించిన మందులు ప్రసూతి వార్డుల్లో ఏసీలు , కూలర్లు ఏర్పాటు చేయడం అన్నీ కలగలిపి ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. మచ్చుకకు మణుగూరు ఆసుపత్రిలో ఫిబ్రవరి నెలలో కేవలం 8 డెలివరీలు కాగా, ఏప్రిల్ నెలలో 58 డెలివరీలు అవడం విశేషం. జిల్లా వ్యాప్తంగా ఫిబ్రవరి నెలలో 300 ఉన్న ప్రసవాల సంఖ్య ఏప్రిల్ నెలలో 400 కు చేరింది. భవిష్యత్తులో కూడా పెరిగే అవకాశం ఉంది. విశేషమేమిటంటే ప్రభుత్వ ఆసుపత్రులలో కోత లేకుండా సుఖప్రసవాల సంఖ్య అధికంగా ఉంది. ప్రైవేటు ఆసుపత్రులతో పోలిస్తే సిజేరియన్ సెక్షన్ సంఖ్య ప్రభుత్వ ఆసుపత్రులలో చాలా తక్కువగా ఉంది. సాధారణంగా ప్రైవేటు ఆసుపత్రులలో ఒక కాన్పుకు సుమారు 30 నుండి 40 వేలు ఖర్చు అవుతుంది. ప్రభుత్వ ఆసుపత్రులలో అంకితభావంతో పని చేస్తున్న వైద్య సిబ్బంది, వసతులు ,సౌకర్యాలు పెరగడంతో ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ఆకర్షితులవుతున్నారు. తద్వారా పేద ప్రజలు తమ కాన్పుకి సంబంధించిన స్కానింగ్, రక్త పరీక్షలు, ఆపరేషన్, తదితర ఖర్చుల భారం తగ్గుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న మెరుగైన సేవల పట్ల జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి సిబ్బంది సైతం తాము పనిచేస్తున్న ఆసుపత్రులలో కాన్పు చేయించుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.

# మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

(మొదటి పేజీ తరువాయి...)

ఒడిసిపట్టాలంటే ఇంకుడు గుంత తప్పని సరిగా నిర్మించాలి అన్నారు. ఇంకుడు గుంత కొలతలు ఒకటి మీటర్ వెడల్పు ఒక మీటర్ పొడవు మరియు ఒక మీటర్ లోతు తో ఒక గుంటను తీసి అందులో అందుబాటులో దొరికే శిధిలాల వ్యర్థాలు మరియు చిన్న చిన్న రాళ్ళను నింపితే సరిపోతుందన్నారు.పాఠశాల ప్రాంగణం అంత పరిశీలించి పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల భవనం ఎక్కడైనా లీకేజీ ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఒక డార్మెటరీ హాలు మరియు రెండు తరగతి గదులు జన్మించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సిపిఓ సంజీవరావు



ను ఆదేశించారు. ఇంకా ఏమైనా పాఠశాలల్లో చేయవలసిన మరమత్తులు, పరిష్కరించాల్సిన సమస్యలను నివేదిక అందించాలని పాఠశాల తరఫున ప్రారంభం నాటికి అన్ని సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.పదవ తరగతి పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణత సాధించినందుకు గాను ప్రిన్సిపల్ గీత జ్యోతి నీ కలెక్టర్ అభినందించారు. బూర్గంపాడు మండల పర్యటనలో భాగంగా తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలుర ఉన్నత పాఠశాల, మరియు జూనియర్ కాలేజ్, మొరంపల్లి బంజర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,నాగినేనిప్రోలు రెడ్డిపాలెంలోని హై స్కూల్,అంగన్వాడీ సెంటర్లలలో కలెక్టర్ స్వయంగా పలుగు, పారా పట్టి ఇంకుడు గుంతను తవ్వి అందరిని ప్రోత్సాహించారు. అనంతరం నాగినేనిప్రోలు పంచాయతీలోని నర్సరీని,లక్ష్మీపురంలోని ఉపాధి హామీ ద్వారా మునగ సాగును పరిశీలించి చాలా బాగుందని మెచ్చుకున్నారు. సారపాకలోని పాఠశాల పిల్లల ఏకరూప దుస్తుల తయారీ కేంద్రాన్ని పరిశీలించి మే నెల చివరి నాటికి ఏకరూప దుస్తుల తయారీ పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట తహశీల్దార్ ముజాహిద్,ఎంపీడీవో జమలారెడ్డి, ఎంఈఓ యదు సింహరాజు,ఎంపీఓ బాలయ్య, ఏపీవో విజయలక్ష్మి,ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట





**టేకులపల్లి,మే03,ప్రజాజ్యోతి:** అత్యంత వైభవంగా కోయగూడెం గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. శనివారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో బొడ్రాయి, ధ్వజస్తంభం, ఆంజనేయస్వామి, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, లక్ష్మీ దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా గ్రామ దేవతల విగ్రహాల ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం మాజీ సర్పంచులు కోరం సురేందర్, కోరం ఉమ, ఇల్లెందు డీఎస్పీ చంద్రభాను, సీఐలు తాటిపాముల సురేష్, బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ : నాగ రాజ శేఖర్



**అన్నపురెడ్డిపల్లి,మే 3,ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ నాగరాజ శేఖర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో విద్యార్థులు పాల్గొని వేసివి సెలవులను ఆహ్లాదంగా, ఆనందంగా గడపాలని నాగరాజ శేఖర్ అన్నారు. మండల విద్యాధికారి ఆనంద కుమార్ మాట్లాడుతూ యోగ, డ్రాయింగ్, ధ్యానం, వేద గణితం, ఆట పాటలలో శిక్షణ ఇస్తారని తెలియజేశారు. విద్యార్థులకు ఉపయోగపడే మరియు నైతిక విలువలను పెంపొందించే వీడియో లను కూడా చూపిస్తారని అన్నారు. 15 రోజుల శిక్షణకు కావలసిన అధ్యాపకులను ఏర్పాటు చేశారు. స్కౌట్స్, గైడ్స్ లలో కూడా ప్రత్యేక శిక్షణను ఇస్తారని తెలియజేశారు. ఈ శిక్షణా శిబిర ప్రారంభ సమావేశములో డ్రాయింగ్ మాస్టర్ రాజేష్, వేద గణితం టీచర్ శ్రావణి, గైడ్ కెప్టెన్ భారత మాత, వ్యాయామ ఉపాధ్యాయులు జయరాం, పాఠశాల ఉపాధ్యాయులు శాంత, వసంత, సుశీల, పద్మ, బాబులాల్, మండల విద్యావలారుల కేంద్ర సిబ్బంది శిరీష, నాగమణి, వెంకట రమణ, మరియు పాఠశాల బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు సన్మానం



**టేకులపల్లి,మే03,ప్రజాజ్యోతి:** బోడు గ్రామంలలో పదో తరగతిలో మొదటి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థినులకు తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భూక్యా వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఆర్థిక సాయం కావాలన్నా చేయడానికి ముందుంటామని వారు హామీ ఇచ్చారు. సత్ ప్రవర్తనతో విద్యార్థులు చదువుకొని ఉన్న ఊరికి చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చే విధంగా ఉండాలని వారు ఉన్నారు. చదువు విషయంపై విద్యార్థులకు ఎటువంటి సహాయమైనా చేయడానికి సిద్ధంగా ఉంటామని వారు తెలిపారు. వీరి ఇచ్చిన భరోసాకు తల్లిదండ్రులు ఆనందా న్ని వ్యక్తం చేశా రు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్, టేకులపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు చంద్రశేఖర్ గ్రామ పెద్దలు కుంజ సాంబయ్య , పోతుగంటి వీరభద్రం , అన్నారపు రవికుమార్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర జగన్ బోడు పోలీస్ స్టేషన్ ఏ ఎస్ఐ బిలియా,మాడే చంద్ర శేఖర్, నల్లబోతుల సతీష్ చింత కళ్యాణ్ ,అడప సమ్మయ్య, దుస ప్రశాంత్, వెలిశాల మహేష్, గ్రామస్తులు పాలొగొన్నారు.

# మంత్రి పొంగులేటి ప్రకటన బాధాకరం

**కొత్తగూడెం, మే 3, ప్రజాజ్యోతి :** రాష్ట్రవ్యా ప్తంగా రెండో విడత ఇంది రమ్మ లబ్ధిదారుల ఎంపిక లో ప్రభు త్వం గందరగోల ప్రకటనలు చేస్తుం డడం బాధాకరమని సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొ న్నా రు . రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల సర్వేలు ఎల్1 ఎల్2 ఎల్3 అంటూ మూడు విభాగాలు చేయడం ఆ విభా గాల లో విడతలవారీగా ఇస్తా మని గతంలో ప్రకటించారు. కానీ మరల ఎంపికలు జరి గేటప్పుడు ఎల్ వన్, ఎల్ టు, ఎల్ త్రీ లో ఎక్కడ ఉన్న ఇండ్లు మంజూరు చేయాలి అంటూ ప్రకటిం చడం హాస్యాస్పదమని ఆయ న అన్నా రు. అంతేకాకుండా గతంలో ప్రభు త్వం ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి ఇస్తుంది మీరు ఎంత పెద్ద ఇల్లు అయి నా అదనంగా డబ్బులు వేసుకొని నిర్మించుకోవచ్చని రాష్ట్ర ముఖ్య మంత్రి అనేకసార్లు ప్రకటించి ప్రస్తుతం 600గజాలు ఉండాలి 700 గజాలు ఉండా లి అంతలోనే నిర్మిం



చాలంటూ లబ్ధిదా రులను ప్రజలను గందర గోళం పరుస్తున్నారని ఆయన విమర్శించా రు. ప్రభు త్వం రోజుకో ప్రకటన చేస్తుం డడంతో అధికారులు సైతం ఏం చేయ లేని పరిస్థితుల్లోకి నెట్టివేయబడుతు న్నారని, రేపు అవినీతి అక్రమాలు జరిగితే అధికారులే బాధ్యత వహిస్తా రని, ఇటు లబ్ధిదారులు అటు ప్రభు త్వం ప్రకటిస్తుండడం ప్రభుత్వం రోజు కు ఒక మాట మాట్లాడుతుండడంతో మధ్యలో అధికారులు బల య్యే అవకా శం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్ర భుత్వమే ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎల్ వన్ లో నిరుపేదలకు ఇవ్వలేకపోతుండడం ఏంటని ఆయన ప్రశ్నిం చారు. ఇప్పటికైనా ఒక స్పష్టమైన వైఖరి ప్రక టించాలని ఆయన డి మాండ్ చేశారు. పట్టణ ప్రాం తాలకు కేవలం 500 ఇండ్లు కాదని ఎల్ 1 ఎం త మంది ఎంపిక చేయబడితే అంత మందికి ఇవ్వాలని ఆయన ఒక ప్రకట నలో డిమాండ్ చేశారు. జిల్లా కేంద్ర మైన కొత్తగూడెం 36 వార్డులకు వార్డు కు 25 చొప్పున 2500 ఇండ్లు ఇవ్వా లని ఉమ్మడి జిల్లా మంత్రి పొంగులేటి కొత్త గూడానికి ప్రత్యేక ప్రాధా న్యతతో ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాం డ్ చేశారు. ఉమ్మడి జిల్లా మం త్రి గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి రోజుకో మాట చెప్తుండడం సరైంది కాదని ఆయన పేర్కొన్నారు.

## నామా నాగేశ్వరావు, వనమాకు ఘన స్వాగతం





**పాల్వంచ(రూరల్),మే 03,ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలం, పాండు రంగాపురం గ్రామంకు చెందిన పాల్వంచ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పూసల విశ్వనాథం కుమారుని వివాహము ఇటీవల జరిగింది. అయితే నామ నాగేశ్వరావు ఆరోజు అందుబాటులో లేనందున శనివారం రోజున మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు పాల్వంచ పర్యటనలో భాగంగా మాజీ మంత్రివ ర్యులు వనమా వెంకటేశ్వరరావు ఇరువురు కలిసి పాండురంగాపురం విశ్వనాథం నివాసమునకు వెళ్లి నూతన వధూవరులను సాయిచరణ్ సాయి, రుచిత లను ఆశీర్వదించటం జరిగినది. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ శ్రేణులు నామ, వనమాకు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కిలారి నాగేశ్వరరావు, సొసైటీ వైస్ చైర్మన్ కంపెల్లి కనకేష్, బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, అధ్యక్షులు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్ మూర్తి, లక్ష్మీదేవి పల్లి, అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, గుండాల వెంకటనారాయణ, ఉద్యమ నేత టిఆర్ఎస్ సురేష్, సింధు తపస్వి చిన్నంశెట్టి రంగారావు, పూసల కొండలరావు, పత్తిపాటి శ్రీను, కుంచా కొండలరావు, జక్కుల శ్రీశైలం, సోమనబోయిన శీను, కట్ట, భద్రయ్య అంజయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలాజీ కళ్యాణం



**అన్నపురెడ్డిపల్లి, మే 3, ప్రజా జ్యోతి:** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో శనివారం స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉద యం నుంచి స్వామివారికి సుప్రభాత సేవ,అభిషేకము, అష్టోత్తరము, గోత్ర నామార్చనలు, పుష్పార్చనలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రతాపురం ప్రసాదాచార్యులు శ్రీదేవి భూదేవితో వెంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని సాంప్రదాయ రీతిలో, మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలతో కళ్యాణం జరిపించారు. స్వామివారి కళ్యాణం తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కలయుగ దైవాన్ని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ మేనేజర్ పాకాల వెంకటరమణ పర్య వేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బందితో అన్ని ఏర్పాట్లు చేశారు.

## జెకె ఓసి ఎఐటియుసి నూతన ఫిట్ కార్యదర్శిగా శ్రీనివాస్ రెడ్డి

**ఇల్లందు, మే 3, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా జెకె ఓసి ఎఐటియుసి నూతన ఫిట్ కార్యదర్శిగా నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డిని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. అనంతరం నూతన కమిటీని మేనేజర్ పూర్ణచంద్రరావు కు ఎఐటి యుసి బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ పరిచయం చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జెకె ఓసి ఫిట్ కార్యదర్శిగా సంజీవ చారి కొనసాగినారని, ఆయన మెడికల్ బోర్డు కావడం మూలానా నూతన ఫిట్ కార్యదర్శి ఎన్నిక నిర్వహించాల్సి వచ్చిందన్నారు. అదేవిదంగా పిట్ సహయ కార్యదర్శులుగా బొల్లేద్దుల శ్రీనివాస్, చిక్కా శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఆర్. పైడిరాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని పేర్కొన్నారు. జనరల్ షిఫ్ట్ ఇంచార్జ్ గా వెంగళ రవి, ఎ రిలే ఇంచార్జ్ గా ఎన్. ప్రతాప్ కుమార్, బి రిలే ఇంచార్జ్ గా జక్కుల శ్రీనివాస్, సి రిలే ఇంచార్జ్ రమేష్ సింగ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. భాద్యాతాయుతంగా పనిచేయాలని కార్మికుల సమస్యలపై నిత్యం స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్య క్షులు దాసరి రాజారాం, పైడిరాజు, జక్కుల శ్రీనివాస్, రమేష్ సింగ్, నాగరా జు, చిక్కా శ్రీనివాస్, ఐలయ్య, వెంగళ రవి, వంగ శ్రీనివాస్, తిరుమల రావు, మంగపతి రావు, టి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## గోవధ నిషేధం అవగాహన సదస్సు

- **గో హత్య నిషేధం, జంతువులను సంరక్షిద్దాం**





**పాల్వంచ(రూరల్),మే 03,ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలం మండల పరిషత్ కార్యాలయంలో గోవధ నిషేధం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సులో పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ గో హత్య నిషేధం, జంతు సంరక్షణ చట్టం 1977 ప్రకారం ఆవులు ,దూడలు, గేదలు వధించడాన్ని నిషే ధించాలని వక్తలు చర్చించారు. అక్రమ రవాణా పశువులను తరలించడాన్నీ నిషే ధించడానికి గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని నిర్ణయించారు. పశువుల ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రము, పశు వైద్యాధికారి జారీ చేసిన సర్టిఫికెట్ తప్పనిసరి పశువులను రవాణా చేసే వ్యక్తి/ఏజెన్సీ వద్ద పశువులకు సంబంధించిన వెటర్నరీ డాక్టర్ ధ్రువీకరణ పత్రం ఉండాలని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో జి. వివేక్ తహసిల్దార్, ఎస్సై నరేష్, జి. రమేష్ వెటర్నరీ డాక్టర్, ఇంచార్జి ఎంపీడీవో సుధాలక్ష్మి, మండల పంచాయతీ అధికారి బి. నారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన



**భద్రాచలం టౌన్, మే 3, ప్రజాజ్యోతి :** అర్హత ఉన్న లబ్ధిదారులకే రాజీవ్ యువ వికా సం ద్వారా రుణాలు మంజూరు అవుతాయని దరఖాస్తు చేసుకున్న లబ్ధిదా రులు దళారులను నమ్మి మోసపోవద్దని భద్రాచలం ఎంపీడీవో బొగ్గా నారాయణ స్పష్టం చేశారు. శనివారం రాజీవ్ యువ వికాసం రుణాలపై వివిధ బ్యాంకర్లతో తన కా ర్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిం చారు. పట్టణ వ్యాప్తంగా 2004 దర ఖాస్తులు వచ్చాయని, ప్రతి దరఖాస్తు క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు చెప్పారు.

## భద్రాద్రిలో వేసవి శిక్షణా శిబిరాలు ప్రారంభం




**భద్రాచలం టౌన్, మే 3, ప్రజాజ్యోతి :** జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో వేసవి శిక్షణా శిబిరాలను ప్రారంభించారు. అందులో భాగంగా శనివారం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్. యుగంధర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్ సెక్రటరీ మహేందర్, జిల్లా కోచ్ నాగేంద్ర ఆధ్వర్యంలో భద్రాచలం కోచ్ గిరి ప్రసాద్ భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్.యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి అవసరమని, వేసవి శిక్షణా శిబిరాలను ప్రతి క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు క్రీడలలో రాణించి ఎంతోమంది రాష్ట్రస్థాయిలో జాతీయస్థాయిలో అంతర్జాతీయ స్థాయిలో రాణించి పేరు తెచ్చుకున్నారు అని, ఇదే తరహాలో ప్రతి ఒక్కరూ విద్యతోపాటు క్రీడలను కూడా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ కే మహేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రాచలం జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు ఏర్పాటుచేసినటువంటి ఈ వేసవి శిక్షణ శిబిరాన్ని వినియోగించుకోగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ జే గిరి ప్రసాద్, బిపిఎల్ స్కూల్ పిఈటి దుర్గారావు, పిఈటి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న సమాచార పౌర సంబంధాలశాఖ జేడీ



**భద్రాచలం టౌన్, మే3, ప్రజాజ్యోతి :** శ్రీసీతారామచంద్రస్వామివారిని రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖ కార్యాలయం జాయింట్ డైరెక్టర్ డీవీస్ జగన్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ పర్యవేక్షకుడు సాయిబాబా, అర్చకులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. అనంతరం బలిపీఠం వద్ద పూజలు నిర్వ హించి ఆలయంలోని ఉప ఆలయాలైన లక్ష్మీతాయారు, అభయాంజనేయ స్వామి ఆలయాల్లో పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టతను ఆయనకు అర్చకులు వివరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీఆర్వో వెంకటరమణ, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రాద్రిలో శ్రీరామదీక్షితుల శ్రీరామదీక్ష విరమణ

- భద్రగిరి ప్రదక్షణ నిర్వహించిన దీక్షితులు



**భద్రాచలం టౌన్,మే 3, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆద్వర్యంలో శనివారం శ్రీరామదీక్షితులు శ్రీరామ దీక్ష విరమణ జరిగింది. తొలుత బేడా మండపంలో ఉత్సవమూర్తుల వద్ద శ్రీరామ దీక్షితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి చిత్రపటంతో భద్రగిరి ప్రదక్షిణ కొనసాగింది. దేవస్థానం ఏఈవో శ్రావణ కుమార్ శ్రీ రామపాదుకులను శిరస్సుపై పెట్టుకొని శ్రీరామ దీక్షితులతో కలిసి పాదయాత్ర సాగింది. రామాలయం, సూపర్ బజారు సెంటర్, యుబీ రోడ్డు, అంబేద్కర్ సెంటర్, సాయిబాబా టెంపుల్ రోడ్డు, రాజ వీధి మీదుగా భద్రగిరి ప్రదక్షిణ తిరిగి రామాలయంకు చేరుకుంది. అనంతరం భద్రుని కోవెలలో దీక్ష విరమణ గావించారు. అనంతరం అన్నదాన సత్రంలో శ్రీరామదీక్షితులకు అన్నదానం నిర్వహించారు.

## ఎస్సీ దరఖాస్తుదారులకు ముఖాముఖీలు



**ఇల్లందు, మే 3, ప్రజాజ్యోతి :** రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఎస్సీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం మెప్మా కార్యాలయంలో బ్యాంకర్లు, అధికారుల సమక్షంలో ముఖాముఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో 496 మంది దరఖాస్తు చేసుకోగా 382 మంది హాజరైనట్లు తెలిపారు. ఆయా బ్యాంకర్లు దరఖాస్తుదారుల ఆధార్ కార్డు, పాన్ కార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుషావలి, ఏఓ శ్రీనివాస్ రెడ్డి, బ్యాంక్ అధికారులు, మెప్మా, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- వేసవికాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి....
- వడగాలులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్, మే 3, ప్రజా జ్యోతి :** రోజు రోజుకు ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రజలకు పలు సూచనలు చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి కార్యాలయం నుండి మాట్లాడుతూ వడ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల పై వివరించారు. ఎండదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని, ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్న నేపథ్యంలో వడ దెబ్బలు, ఇతర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వివరించారు. వడదెబ్బ తగిలిన వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అధికారు లను ఆదేశించారు. ఎండాకాలంలో నిలిపి ఉన్న వాహనాలలో పిల్లలు పెంపుడు జంతువులను వదల వద్దని, మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్, టీ, కాఫీ, స్వీట్స్ చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని , చెప్పులు లేకుండా బయట నడవవద్దని అన్నారు. అలాగే చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతి రోజు సరిపడ నీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపిని దరించాలని, ద్విచక్రవాహానాల పై సుదూర ప్రయాణాలు చేయకూడదని సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటీతో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడు కోవచ్చన్నారు. చర్మం పై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మం పై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆసుపత్రులలో సంప్రదించి లేదా 108 కు ఫోన్ చేసి చికిత్స, అవసరమైన మందులు పొందాలని, అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ కోరారు.

## పలు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చ.. మాజీ ఎంపీ నామా







**అన్నపురెడ్డిపల్లి, మే 3, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు తో కలిసి పర్యటించారు. ముందుగా అబ్బుగూడెం గ్రామం లో పైడిమల్ల శ్రీనివాస్ రెడ్డి కుమారుడు సాయి వివాహం ఇటీవలే జరగగా శనివారం వారి వద్దకు వెళ్లి నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మర్రిగూడెం గ్రామంలో వీరబోయిన వెంకటేశ్వర్లు నాన్న ఇటీవలే మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బుచ్చన్నగూడెం గ్రామం లో పలగాని పుల్లయ్య మనవడు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా దశ దిన కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సున్నం నాగమణి, వగ్గెల పూజ, ములకలపల్లి మండల పార్టీ అధ్యక్షులు మొరంపూడి అప్పారావు, భారత రాంబాబు, కొత్తూరు వెంకటేశ్వరరావు, నర్సారెడ్డి, కృష్ణ, మోహన్ రావు, ప్రసాద్, చెన్నారెడ్డి, రాఘవులు, గోపాల్, వెంకటేష్, వేణు, చల్ల రాంబాబు, యాకుబ్, బాదుషా, భూపతి శ్రీను, తదితరులు ఉన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన



**భద్రాచలం టౌన్, మే 3, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారికి శనివారం ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసార్చన నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారికి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, కంకణధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, వేద ఆశీర్వచనంను వైదికసిబ్బంది నిర్వహించారు. అలాగే శనివారం అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వేసవి సెలవులు కావడంతో భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

## భద్రాద్రి రామయ్యను దర్శించుకున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్సీ



**భద్రాచలం టౌన్, మే 3,ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ కుటుంబ సమేతంగా శనివారం దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంబం, గర్భగుడి వద్ద పూజలు నిర్వహించి ఆలయంలోని ఉప ఆలయాలైన లక్ష్మీతాయారు, అభయాంజనేయస్వామి ఆలయాల్లో పూజలు చేశారు. ఆలయ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్, కో-కన్వీనర్లు ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్రావు పాల్గొన్నారు.